# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition


మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం । 14 ఫిబ్రవరి 2026 । ■ 11 పేజీలు


3



## ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు




# హస్తం హవా..!

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

- ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పురపాలక సంఘాల్లో కాంగ్రెస్ ఆధిక్యం ■ పైచేయి సాధించిన అధికార పార్టీ
- ■ మంచిర్యాల కార్పొరేషన్ సహా మెజారిటీ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకి.. ■ క్యాతనపల్లిలో గులాబీ పార్టీకి అవకాశం
- ■ ఆదిలాబాద్‌లో కమల వికాసం.. ■ నిర్మల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాగా ■ 25 కౌన్సిలర్ స్థానాలతో స్పష్టమైన ఆధిక్యం
- ■ ఖానాపూర్‌లో మూడు పార్టీలకు ఆదరణ ■ హంగ్ దిశగా భైంసా బల్దియా ■ ఇంటిపెండెంట్ల హవా
- ■ కుమ్రంభీం జిల్లాలో ఓటర్ల విలక్షణ తీర్పు ■ 2మున్సిపాలిటీల్లో హంగ్ ■ బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉన్నా దక్కని మ్యాజిక్ ఫిగర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పురపాలక ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. గతంలో జిల్లాను శాసించిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తీవ్ర పరాభవం ఎదురైంది. మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు మెజార్టీ మున్సిపాలిటీలను కాంగ్రెస్ తన ఖాతాలోకి వేసుకోగా, గులాబీ పార్టీ కేవలం క్యాతనపల్లికి మాత్రమే పరిమితమైంది. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ పాగా వేయగా, ఎంఐఎం కంచుకోట భైంసాలో బల్దియా పీఠం హంగ్ దిశగా పయనిస్తోంది. ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ అతిపెద్ద పార్టీగా అవతరించినా, స్వతంత్రులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో అధికారం చేజారుతోంది. ఖానాపూర్‌లో కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ జతకట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మాజీ మంత్రి జోగు రామన్న తనయుడు ప్రేమేందర్ ఓటమి బీఆర్ఎస్ శ్రేణులను కలవరపెడుతోంది. ఏది ఏమైనా జిల్లాలో కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగుతుండగా, బీజేపీ కేవలం ఆదిలాబాద్‌కు పరిమితమైంది.



11

### మహా శివరాత్రికి

## శైవక్షేత్రాలు ముస్తాబు

జిల్లాలో శనివారం నుంచి నిర్వహించే మహా శివరాత్రి ఉత్స వాలకు శైవక్షేత్రాలను ముస్తాబు చేశారు. వాంకిడి మండల కేంద్రంలోని చిక్లీనదీ తీరాన కాకతీయుల కాలంలో నిర్మిం చిన శివకేశవాలయం చరిత్రకు చిహ్నంగా నిలుస్తోంది. ఆలయాన్ని కాకతీయులు తమ విజయానికి సూచికంగా ఇక్కడ నిర్మించారు. ఆలయంలో శివకేశవులతో పాటు, రేణు కామాత విగ్రహాలు ఉన్నాయి. శివకేశవులు ఒకే చోట కొలువుదీరడం విశేషం. ఆలయ నిర్మాణం పరిశీలిస్తే ఆనాటి శిల్పకళ వైభవం ఉట్టిపడుతుంది. ఆలయంశిథిలావస్థకు చేరుకునే సమయంలో గ్రామస్థులు ముందుకు వచ్చి మరమత్తులు చేపట్టి ఆలయాన్ని కాలగర్భంలో కలసిపోకుండా కాపాడుకున్నారు.

### విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన

## ఉపాధ్యాయుడి సస్పెండ్

పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం జరిగిందని కుమ్రంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. పెంచికల్‌పేట మండలం చేడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై చర్యలు తీసుకున్నారు.



11




## పర్యావరణ పరిరక్షణకు కృషి

- ■ ఫారెస్టు విస్తరణ పనులను పరిశీలించిన అధికారులు
- ■ కేకేఓసీ, ఆర్కేఓసీలను సందర్శించిన అటవీ, సింగరేణి అధికారులు
- ■ గనుల విస్తరణ, డంపింగ్ యార్డ్, ఉపరితల గని కోసం స్థల పరిశీలన

ఆర్‌కేపీ ఫేజ్-2 విస్తరణ పనులను శుక్రవారం రాష్ట్ర అటవిశాఖ అధికారులు పరిశీ లించారు. సింగరేణి విస్తరించిన అటవిప్రాంతానికి బదులుగా అను కూలంగా ఉండే అటవి పెంపకాల గురించి స్థలాలని అధికారులు పరిశీలించారు. రాష్ట్ర అటవిశాఖచీఫ్ కన్జర్వేటర్ శరవనన్, డిప్యూటి కన్జర్వేటర్ సంగీత, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శాంతారాం, మంచి ర్యాల జిల్లా అటవిశాఖ అధికారి ఆశిస్‌సింగ్‌లు పరిశీలించారు. భూ విస్తీర్ణం, నీటి లభ్యత, భవిష్యత్ అటవి అభివృద్ధి అవకాశాలను అధికారుల బృందం మందమర్రి జీఎం రాధాక్రిష్ణ, శ్రీరాంపూర్ జీ ఎం శ్రీనివాస్‌లకు వివరించారు.

# విజయోత్సవ సంబరాల్లో గెలిచిన అభ్యర్థులు



బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో విజయాన్ని వరించిన వార్డు సభ్యులు విజయోత్సవ ర్యాలీలను ఘనంగా నిర్వహించారు. కౌంటింగ్ హాల్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండే ర్యాలీకి అనుమతి ఉండడంతో బాణసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన 16 వార్డు అభ్యర్థి మతమరి రాయమల్లు గెలవడంతో ఆయన అనుచరులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలను పంచుకున్నారు. అనంతరం గెలిచిన అభ్యర్థి వార్డు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అదేవిధంగా వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తన గెలుపునకు సహకరించిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఇంటింటికి వెళ్లి తన విజయోత్సవంలో అందరూ భాగస్వాములేనని ఆయన వ్యాఖ్యానించారు. 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన చిప్ప అర్చన మనోహర్ గెలుపొందడంతో ఆయన అనుచరులు బాణసంచా పేల్చి కుంకుమను చల్లుకొని విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.

ఆయా వార్డులలో గెలుపొందిన అభ్యర్థులను వారి అనుచరగణం విజయోత్సవ ర్యాలీలతో సంబ రాలను జరుపుకోవడం పట్టణంలో జరిగింది.

### బెల్లంపల్లి మున్సిపల్‌లో విజయంను వరించిన అభ్యర్థులు...

బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వారిలో ఒకటవ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి కొయ్యడ ప్రసన్న, రెండవ వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి నిచ్చకోల వంశీకృష్ణ, మూడో వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి లక్కాకుల సౌజన్య, నాలుగో వార్డ్ నుండి బిఆర్ఎస్ అభ్యర్థి ఈట కమల, ఐదవ వార్డు నుండి బీఆర్ఎస్ అభ్యర్థి గోగర్ల స్వప్న, ఆరో వార్డు నుండి బీఆర్ఎస్ అభ్యర్థి సల్ల కృష్ణవేణి,ఎడవవార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి దావ స్వాతి రమేష్, 8వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఎండి నిజాముద్దీన్, 9వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి కాంపల్లి రాజం, పదో వార్డ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఢీ కొండ పద్మ, 11వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి గాలి సుమలత, 12వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి తిరుమల వాసు ధరావత్, 13వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి దొంగల రాజ్‌కుమార్, 14వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి ఆసాడి మధు, 15వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత, 16వ వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి మత్తమారి రాయమల్లు, 17వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి రామిశెట్టి సత్యనారాయణ, 18 వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి బత్తుల అనిత, 19వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి ఇమ్రాన్ షేక్, 20 నుండి బిఆర్ఎస్ అభ్యర్థి తాండ్ర స్రవంతి, 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రాజనాల రమేష్, 22వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పీక ఎల్లాబాయ్, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జంగం కల్పన ,24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి విజయలతా శ్రీనివాస్, 25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కంకటి ప్రణీత శ్రీనివాస్, 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇప్ప కుమారస్వామి, 27వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ కుమార్, 28వవార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిప్పఅర్చన మనోహర్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మేడి పున్నం చందు, 31ఇండిపెండెంట్ అభ్యర్థి సుకేశిని భరద్వాజ్, 31 వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బండారిస్రవంతి, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలి హారిక కృష్ణ, 33 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోలు ఉమాదేవి శ్రీనివాస్ ,34 వ వార్డు బిజెపి అభ్యర్థి కొక్కుల రామ్మూర్తిలను విజయం వరించాయి.



## విద్యార్థులు చదువుతో పాటు
# క్రీడల్లోనూ రాణించాలి

రెబ్బెన, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ముఖ్యమని విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా నేర్పించాలని గోలేటి సింగరేణి జీఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గోలేటి లోని భీమన్న స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో జిల్లా నుంచి 16 టీంలు పాల్గొనగా తిర్యాణి మండలం విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో గోలేటి గ్రామ సర్పంచ్ అజ్మీర బాబురావు, రెబ్బెన మండల విద్యాశాఖ అధికారి మెకర్తి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు, సునార్కర్ అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు భత్తుల సదానందం, రేగళ్ల వెంకటేశ్వర్లు, ఉప్పల నరసింహా చారి, మండల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లో
# గుర్తులు లేవని ఆందోళన

ముథోల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

భైంసాకు చెందిన 23వ వార్డు అభ్యర్థులు పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లో సింహ్మం, బాల్ గుర్తులు లేవని ఆందోళన చేపట్టారు. కౌంటింగ్ ఆపాలని అభ్యర్థుల నిరసన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లాలో మునిసిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా... భైంసాకు చెందిన 23వ వార్డు అభ్యర్థులు పోస్టల్ బ్యాలెట్‌లో తమకు సంబంధించిన గుర్తులు లేవని ఆందోళనకు దిగారు. 23 వార్డుకు చెందిన స్వతంత్ర అభ్యర్థి బాల్ గుర్తు నుంచి పోటీ చేసిన తోట రాము, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేసిన పెరుగు నవీన్ సింహం గుర్తు పోస్టల్ బ్యాలెట్ లో లేవంటూ ఆందోళనకు దిగారు. పోటీలో లేని ఉంగరం గుర్తు బ్యాలెట్‌లో ప్రత్యక్షమైందని కౌంటింగ్ నిలిపి వేయాలంటూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగలేవంటూ మీడియా ముందుకు వచ్చి వాపోయారు.

# కౌంటింగ్ కేంద్రం బీఆర్ఎస్ నాయకుల ఆందోళన




బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

బెల్లంపల్లిలో కౌంటింగ్ హాల్లో ఎమ్మెల్యే వినోద్ అనుమతి లేకుండా వెళ్లడం కలకలం రేపింది. అక్కడ ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యే రాకపై అభ్యంతరం చెబుతూ వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కౌంటింగ్ కేంద్రంలోకి రావడానికి ఎలా అనుమతి ఇచ్చారని బీఆర్ఎస్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వాగ్వాదానికి దిగారు. అధికార పార్టీకి ఎన్నికల అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ నేరుగా కౌంటింగ్ కేంద్రంలోకి రవడాన్ని గమనించిన బీఆర్ఎస్ శ్రేణులు పాస్ లేకుండా లోపటికి ఎలా వచ్చారని వాగ్వాదానికి దిగారు. మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యనులోనికి అనుమతించని అధికారులు, ఎమ్మెల్యేను ఎలా అనుమతించారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల అనిత ఏజెంటు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ అభ్యర్థి రామకృష్ణ గొడవకు దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ ఏజెంట్లు మల్లయ్యలతో బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదం ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడే ఉన్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఇరు వర్గాలను శాంతింప చేశారు. గొడవను సద్దుమణించారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎమ్మెల్యేలోనికి రావడంతో కౌంటింగ్ హాల్లో ఒక్కసారి అలజడి రేగింది. ఈ ఘటనకు వ్యతిరేకంగా కౌంటింగ్ కేంద్రం ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో ఒక్కసారిగా కౌంటింగ్ కేంద్రం వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల జోక్యంతో కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## విజయోత్సవ ర్యాలీలు
# నిర్వహిస్తే కేసులు తప్పవు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ర్యాలీలు, విజయోత్సవ సంబరాలు జరుపుకునేందుకు అనుమతి లేదని డిఎస్పీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత అధికారుల అనుమతి మేరకే నిర్దేశించిన రోజు మాత్రమే విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఆయా వార్డుల్లో గెలిచిన అభ్యర్థులు టపాకాయలు కాల్చవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో
# బీఆర్ఎస్, సీపీఐ నాయకుల సంబరాలు

మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు సాధించిన బీఆర్ఎస్, మిత్రపక్షమైన సీపీఐ నాయకులు కలసి శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 22 స్థానాలకు గాను బీఆర్ఎస్ 12, మిత్ర పక్షం సీపీఐ 3, కాంగ్రెస్ 5 వార్డుల్లో గెలుపొందింది. దీంతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, సీపీఐ నాయకులు పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కౌన్సిల్‌లో మంచి పరిపాలన అందిస్తామని, అధికార పార్టీ వారు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన మున్సిపల్ ప్రజలు బీఆర్ఎస్, సీపీఐని ఆశీర్వదించారని పేర్కొన్నారు.



# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు ఉట్నూరు సిఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు మార్కగూడ గ్రామ పంచాయతీ నవగూడకు చెందిన కొడప రమేష్ అలియాస్ కొడప గంగు, కుంర గంగారం మరియు మార్కాపూర్ కొలంగూడకు చెందిన కుమురె కృష్ణ ముగ్గురు కలిసి నవగూడ నుండి ఒక మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సిఐ ఎం ప్రసాద్ ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, పోలీసులు ఇంద్రవెల్లి స్మశాన వాటిక వద్ద వారి కోసం వేచి ఉండగా మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో వారు అక్కడికి చేరుకున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి దాదాపు నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ మరియు రెండు సెల్ ఫోన్లు



స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది. అనంతరం నిందితులను మరియు స్వాధీనం చేసిన ప్రాపర్టీని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై కేసు నమోదు చేసి ఉట్నూర్ కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ సాయన్న పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోగు రామన్న కుమారుడి ఓటమి

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని 34వ వార్డు నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి జోగు రామన్న కుమారుడు జోగు ప్రేమేందర్ పరాజయం పాలయ్యారు. 34వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నిఖిలపై 10 ఓట్ల స్వల్ప తేడాతో ఎంఐఎం అభ్యర్థి నజీర్ అహ్మద్ గెలుపొందారు. దీంతో జోగు ప్రేమేందర్ మూడో స్థానంలో నిలిచారు. మరోవైపు ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటీ చేసిన మాజీ చైర్ పర్సన్ రంగినేని మనీషాకు ఓటమి తప్పలేదు. ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఆకుల రేణుక చేతిలో ఓటమిపాలయ్యారు.

## విజయోత్సవ ర్యాలీ
# నిర్వహించిన కౌన్సిలర్‌పై కేసు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్‌లోని భూక్తాపూర్ 44వ వార్డులో గెలుపొందిన ఎంఐఎం అభ్యర్థి మహమ్మద్ రోహిత్ పై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. అనుమతి లేకుండా డీజేతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు షేక్ షోహిబ్, షేక్ ఇమ్రాన్ తోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసి, ఆటో, డీజేలను సీజ్ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు



## ఛాంపియన్‌గా నిలిచిన లక్ష్మణ్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో స్కై జిమ్ ఆధ్వర్యంలో సింగరేణి కళావేదికలో గురువారం రాత్రి సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు అబ్బురపరిచాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ స్థాయిలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఛాంపియన్‌గా గుండం లక్ష్మణ్ (స్కై జిమ్ బెల్లంపల్లి) టైటిల్ సాధించారు. జూనియర్ ఛాంపియన్‌గా కొలిపాక నితీష్ (సిసిసి), బెల్లంపల్లి ఛాంపియన్‌గా లక్ష్మణ్ టైటిల్ సాధించారు. 50 కిలోల విభాగంలో మునీష్,55 కిలోల విభాగంలో అనిల్,60 కిలోల విభాగంలో ఎం వెంకటేష్, 65 కిలోల విభాగంలో జి లక్ష్మణ్, 70 కిలోల విభాగంలో శిశిరుత్, 75 కిలోల విభాగంలో ముజామ్మి ఖాన్ 80 కిలోల విభాగంలో ఎన్ వెంకటేష్, 85 ప్లస్ విభాగంలో ఎండి సోయబ్ గెలుపొందారు. దాదాపు 100 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీలో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా మిస్టర్ ఇండియా రాజు, ఓరం సురేష్, నాగమల్లేశ్వరరావు, ఇంతియాజ్, శ్రీనివాస్ వ్యవహరించారు. మాజీ అడిషనల్ ఎస్పీ రవికుమార్ జిమ్ నిర్వాహకులు సదానందం, చంద్రశేఖర్, మురహరి రావు వెంకటేశ్వర్లు, గిరి ప్రసాద్, కుప్పిరాల విజయ్, మోబిన్ ఖాన్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ పరోక్ష ఎన్నికలకు

## కట్టుదిట్టమైన నిబంధనలు

### సెక్షన్ 163 అమలు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఈ నెల 16న జరగనున్న పరోక్ష ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 163 కఠినంగా అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ లేదా ప్రైవేట్ ప్రదేశాల్లో ముగ్గురికి మించి గుమికూడరాదని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు. రాజకీయ శిబిరాలు, అనధికార సమావేశాల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రైవేట్, టూర్ వాహనాల వినియోగంపై తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఇందు కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్, సర్వైలెన్స్ బృందాలను అప్రమత్తం చేసినట్లు వివరించారు. ఎన్నికైన అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చాయని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతాయని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఇండిపెండెంట్‌గా గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి

**ఖానాపూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ మూడో వార్డులో బీజేపీ పార్టీ అభ్యర్థి ఆకుల శోభారాణిపై ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాబేగం జేమల్ విజయం సాధించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాబేగం జేమల్ తన భర్త జేమల్‌తో నిర్మల్ డీసీసీ చైర్మన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, మండల అధ్యక్షులు దోనికే దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**



వైద్య సిబ్బంది, వైద్యులు సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్స్, పీహెచ్‌ఎన్, హెచ్‌వో, సీహెచ్‌వోలకు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాత శిశు సంరక్షణలో భాగంగా గర్భిణులకు తప్పకుండా 12 వారాల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. వారికి ఏఎన్‌సీ క్లినిక్ రోజు ల్యాబ్‌లో జరిగే అన్ని పరీక్షలతో పాటు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. సాధారణ ప్రసవాలు చేయాలని సూచించారు. నవజాత శిశువులకు ఇచ్చే జీరో డోస్ నుంచి బూస్టర్ మోతాదు ఇవ్వాలని చెప్పారు. 5,10, 16 ఏళ్ల వరకు టీడీ ఇవ్వాలని, ఎన్‌సీడీ గురించి, స్త్రీలకు వచ్చే క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని చెప్పారు. సర్వైకల్ క్యాన్సర్ రాకుండా హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని, కుష్టు వ్యాధి నివారణ, వ్యాధి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత చికిత్స అందించే విషయంపై డీఎంహెచ్‌వో అవగాహన కల్పించారు. ముఖ్యంగా అయోడైజ్డ్ ఉప్పు వినియోగంపై వివరించారు. అయోడైజ్ లోపం ఉన్న స్త్రీలకు పిల్లలు కాకుండా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలకు బుద్ధిమాంద్యం కలిగే అవకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. క్షయ వ్యాధి వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సమావేశంలో డాక్టర్ వినోద్, ఎన్‌సీడీ వినయ్, సికిల్ సెల్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో బీజేపీ అభ్యర్థి మృతి : కౌంటింగ్ రోజే తీవ్ర విషాదం

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ వేళ విషాదం నెలకొంది. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 10వ వార్డులో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి బత్తిని ఎల్లమ్మ మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. కౌంటింగ్ రోజే పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు.





### 2వ రోజు కొనసాగిన

## సిఎం కప్ పోటీలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

సిఎం కప్ - 2025లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు 2వ రోజు కొనసాగాయని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన క్రీడా పోటీలకు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. జిల్లా యువజన క్రీడా సేవల అధికారి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తిచేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రేణి రాజయ్య కె. రామ్మోహన్ రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్ , బండి రవి, గాజుల శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, విఠల్, సంతోష్, విజయ్, నందం శ్రీనివాస్, కే జ్యోతి, సాగర్, రోజి వరకుమారి, ఏ వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, దాసరి మల్లేష్, సాగర్, తిరుపతి, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న గోలి మణికంఠ

**జన్నారం, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం గోలి వారసులు అని నిరూపించిన గోలి మణికంఠ గోలి చైతన్య చందు దంపతుల కుమారుడు మణికంఠ శుక్రవారం రోజు ఉదయం క్రికెట్ ఆడటానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో సెల్ ఫోన్ దొరకడంతో నేరుగా వారి తండ్రిగారైన గోలి చందుకు అప్పగించాడు దొరికిన మొబైల్ ఫోన్ ని తీసుకునివెళ్ళి పోలీస్ స్టేషన్ లో జన్నారం ఎస్సైకి అప్పజెప్పడంతో ఎస్సై అనూష యజమానిని పిలిపించి గోలి మణికంఠ చేతులమీదుగా సదరు మొబైల్ ఫోన్ యజమానికి అప్పజెప్పారు నిజాయితీ చాటుకున్న గోలి మణికంఠను ఎస్సై అనూష గోలి చందు తదితరులు అభినందించారు.






# విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలి

**జన్నారం, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ పదో తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి,పరీక్షలకు వెళ్లే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు,సానుకూల దృక్పథం తో పరీక్షలు ఏ విదంగా రాయాలని ,సరైన నిద్ర మంచి ఆహారం,యోగ ,మెడిటేషన్ వల్ల మానసిక ఒత్తిడిని నివారించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. ఫలితాలు ఏ విధంగా వచ్చినా సానుకూలంగా ఉండాలని కోరారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పరిశుభ్రతపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ,ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఆశా కార్యకర్త లలిత, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, గోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో హంగ్

## ప్రధాన పార్టీలు బీఆర్ఎస్ 14, కాంగ్రెస్ 14 వార్డులు కైవసం

### కీలకంగా మారనున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీకి 34 వార్డులు ఉండగా జరిగిన ఎన్నికలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ 14 బిఆర్ఎస్ 14 స్థానాలలో 0 వార్డు సభ్యులను విజయం వరించింది అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు ఐదుగురు, బిజెపి ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రధాన పార్టీలకు సమానంగా వార్డులను గెలుచుకోగా స్వతంత్ర అభ్యర్థులు చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు మారనున్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు స్వతంత్ర అభ్యర్థులతో మంతనాలను కాంగ్రెస్ పార్టీ నేతలు జరుపుతున్నారు. అయితే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన వారిలో కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ అభ్యర్థులే ముగ్గురు ఉండడం తో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందనే ధీమా కాంగ్రెస్ పార్టీ నేతల్లో కనిపిస్తోంది. అయితే ఇప్పటికే క్యాంప్ రాజకీయాలకు ప్రధాన పార్టీలు మొదలు పెట్టాయి. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఇదివరకే క్యాంపుకు తరలివెళ్లారు. క్యాంపు రాజకీయాలు ప్రారంభం కావడంతో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లు బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు తమ వంతు ప్రయత్నాలను మొదలుపెట్టారు.

## జైనూర్ మండలంలో నేడు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ నుండి జైనూర్ వరకు లైన్ వర్క్స్ మరమత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ డి.శ్రీనివాస్ తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మరమ్మతు పనులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు సిర్పూర్ (యూ) లింగాపూర్, జైనూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నిర్మల్‌లో విచిత్రం..

# కౌన్సిలర్ అభ్యర్థికి సున్నా ఓట్లు

**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థికి ఒక్క ఓటు కూడా రాకపోవడం కలకలం రేపింది. 42వ వార్డులో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేసిన వహీద్ సోఫీ మహమ్మద్ అబ్దుల్ కు పోలైన 1212 ఓట్లలో ఒక్కటి కూడా రాలేదు. శుక్రవారం వెల్లడైన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థికి 500, కాంగ్రెస్ కు 589, ఏఐఎంఐఎం కు 123 ఓట్లు వచ్చాయి. నోటాకు 2, చెల్లని ఓట్లు 11 నమోదయ్యాయి. ఈ సంఘటన పట్టణంలో చర్చనీయాంశమైంది.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు వీరే

**క్యాతన్‌పల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 113 మంది కౌన్సిలర్లుగా విజయం సాధించేందుకు పోటీపడ్డారు. ఇందులో కాంగ్రెస్ నుంచి 22 మంది, బీఆర్ఎస్ నుంచి 15, బీజేపీ నుంచి 22, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఐఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఇద్దరు, ఏఐఎఫ్బీ నుంచి నలుగురు, సీపీఐ నుంచి ఏడుగురు, జనసేన నుంచి నలుగురు, ఇండిపెండెంట్లు 35 మంది అభ్యర్థులుండగా శుక్ర వారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్‌లో గల సూపర్ బజార్ ఏరియాలోని ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో 22 వార్డులకు 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి వెయ్యి ఓట్ల చొప్పున అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు కలిసి రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు.

**విజయం సాధించిన కౌన్సిలర్లు వీరే...**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో మొదటి వార్డుకౌన్సిలర్‌గా సాంబయ్య (సీపీఐ), రెండవ వార్డు కౌన్సిలర్‌గా పుల్లూరు తిరుమల (కాంగ్రెస్), మూడవ వార్డు కౌన్సిలర్‌గా మంతెన మల్లయ్య (కాంగ్రెస్), నాలుగవ వార్డు కౌన్సిలర్‌గా మంజుల శశికుమార్ (బీఆర్ఎస్), ఐదవ వార్డు కౌన్సిలర్ గా దాముక శిరీష రమేష్ (కాంగ్రెస్), ఆరవ వార్డు కౌన్సిలర్ గా మద్దెల శంకర్ (సీపీఐ), ఏడవ వార్డు కౌన్సిలర్‌గా గుర్రం శ్రీనివాస్ (స్వతంత్ర, కాంగ్రెస్ రెబల్), ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ గా ముని (సీపీఐ), తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా బీమా మల్లేష్ (కాంగ్రెస్), పదవ వార్డు కౌన్సిలర్‌గా వీణ వంక శ్రీనివాస్ (బీఆర్ఎస్), 11వ వార్డు కౌన్సిలర్‌గా బొమ్మ భూమా గౌడ్ (బీఆర్ఎస్), 12వ వార్డు కౌన్సిలర్‌గా గోపతి భాగ్య రాజయ్య (కాంగ్రెస్), 13వ వార్డు కౌన్సిలర్‌గా జే మంజుల (బీఆర్ఎస్), 14వ వార్డు కౌన్సిలర్‌గా నాగుల రాజశేఖర్ (బీఆర్ఎస్), 15వ వార్డు కౌన్సిలర్‌గా ఆర్నె సంధ్యారాణి సతీష్ (బీఆర్ఎస్), 16వ వార్డు కౌన్సిలర్‌గా గండమాల కృపానందం (నాని) (బీఆర్ఎస్), 17వ వార్డు కౌన్సిలర్ గా గొడిసెల సంధ్యారాణి రాజారమేష్ (బీఆర్ఎస్), 18వ వార్డు కౌన్సిలర్ గా పల్లె శ్రీదేవి (కాంగ్రెస్), 19వ వార్డు కౌన్సిలర్‌గా రంగ రాజు లక్ష్మీ (బీఆర్ఎస్), 20వ వార్డు కౌన్సిలర్‌గా కొత్తూరు ప్రభాకర్ (కాంగ్రెస్), 21వ వార్డు కౌన్సిలర్‌గా జబ్బెర స్వర్ణలత (బీఆర్ఎస్), 22వ వార్డు కౌన్సిలర్‌గా మిట్టపల్లి సరిత శ్రీనివాస్ (సీపీఐ) విజయం సాధించారు. మున్సిపాలిటీలోని 22 వార్డులకు కాంగ్రెస్ నుంచి 22 మంది పోటీ పడగా ఏడుగురు కౌన్సిలర్లుగా విజయం సాధించగా, బీఆర్ఎస్ నుంచి 15కి పది మంది, సీపీఐ నుంచి ఏడుగురికి నలుగురు, ఇండిపెండెంట్లు 35 మందిలో ఒకరు కౌన్సిలర్ గా గెలుపొందారు. బీజేపీ, బీఎస్పీ, ఏఐఎంఐఎం, సీపీఎం, ఏఐఎఫ్బీ, జనసేన నుంచి ఒక్కరు కూడా విజయం సాధించలేదు. అలాగే ఇండిపెండెంట్లు 34 మంది ఓటమిపాలయ్యారు.

# చెన్నూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు వీరే

**చెన్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 107 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవి కోసం పోటీ పడ్డారు. ఇందులో కాంగ్రెస్ నుంచి 18 మంది, బీఆర్ఎస్ నుంచి 18, బీజేపీ నుంచి 18, బీఎస్పీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఐదుగురు, సీపీఐ నుంచి ముగ్గురు, జనసేన నుంచి నలుగురు, ఆప్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. శుక్ర వారం చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిది టేబుల్స్ ఏర్పాటు చేసి అదనపు సిబ్బందితో కలిపి పది మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు కలిసి రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు.

**విజయం సాధించిన కౌన్సిలర్లు వీరే...**
చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులలో మొదటి వార్డు కౌన్సిలర్‌గా పూల స్రవంతి సతీష్ (స్వతంత్ర), రెండవ వార్డు కౌన్సిలర్ గా పెద్దింటి పద్మ శ్రీను (కాంగ్రెస్), మూడవ వార్డు కౌన్సిలర్‌గా అంబటి శంకర్ (కాంగ్రెస్), నాలుగవ వార్డు కౌన్సిలర్ గా పెండ్యాల సాగర్ (కాంగ్రెస్), ఐదవ వార్డు కౌన్సిలర్‌గా చెన్నూరి స్వప్న రాజేష్ (కాంగ్రెస్), ఆరవ వార్డు కౌన్సిలర్‌గా నాయకపు వినయ్ (కాంగ్రెస్), ఏడవ వార్డు కౌన్సిలర్‌గా కొప్పుల ప్రభాకర్ (బీఆర్ఎస్), ఎనిమిదవ వార్డు కౌన్సిలర్‌గా సుంకరి శిరీష (కాంగ్రెస్), తొమ్మిదవ వార్డు కౌన్సిలర్‌గా సుద్దపల్లి సునిత సుశీల్ (కాంగ్రెస్), పదవ వార్డు కౌన్సిలర్‌గా గర్రెపల్లి శాంతారాణి వెంకట నర్సయ్య (బీజేపీ), 11వ వార్డు కౌన్సిలర్‌గా ఇమ్రాన్ (బీఆర్ఎస్), 12వ వార్డు కౌన్సిలర్‌గా ఎండీ నజ్మా (కాంగ్రెస్), 13వ వార్డు కౌన్సిలర్‌గా మంత్రి లక్ష్మణ్ (కాంగ్రెస్), 14వ వార్డు కౌన్సిలర్‌గా మేడ స్రవంతి (బీఆర్ఎస్), 15వ వార్డు కౌన్సిలర్‌గా కొమ్మెర విజయలక్ష్మీ సమ్మయ్య (కాంగ్రెస్), 16వ వార్డు కౌన్సిలర్‌గా ముత్యాల రాజేశ్వరి రవి గౌడ్ (బీఆర్ఎస్), 17వ వార్డు కౌన్సిలర్‌గా ఎండీ అజీమోద్దీన్ (కాంగ్రెస్), 18వ వార్డు కౌన్సిలర్‌గా ఏతం శివకృష్ణ (బీజేపీ)లు విజయం సాధించారు. మున్సిపాలిటీలోని 18 వార్డులకు కాంగ్రెస్ నుంచి 18 మంది పోటీ పడగా 11 మంది కౌన్సిలర్లుగా విజయం సాధించగా, బీఆర్ఎస్ నుంచి 18 మందికి నలుగురు, బీజేపీ నుంచి 18 మందికి ఇద్దరు, ఇండిపెండెంట్లు 38 మంది అభ్యర్థులు పోటీ చేయగా ఒక్కరు మాత్రమే విజయం సాధించారు. బీఎస్పీ, సీపీఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ), జనసేన, సీపీఐ, ఆప్ పార్టీల నుంచి అందరు ఓటమి చవిచూడగా ఇండిపెండెంట్లు 37 మంది అభ్యర్థులు ఓడిపోయారు.




## లక్సెట్టిపేట

# మున్సిపాలిటీ కాంగ్రెస్‌దే

### రసవత్తరంగా మున్సిపల్ ఫలితాలు

### కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**లక్సెట్టిపేట, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలోని లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు 40 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవీ కోసం పోటీ పడ్డారు. ఇందులో కాంగ్రెస్ నుంచి 15 మంది, బీఆర్ఎస్ నుంచి 14, బీజేపీ నుంచి 14, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఐఎం నుంచి ఇద్దరు, సీపీఎం నుంచి ఒకరు, జనసేన నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు పోటీపడగా శుక్ర వారం లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని పాత ఎంఎండీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఎనిమిది టేబుల్స్ ఏర్పాటు చేసి అదనపు సిబ్బందితో కలిపి తొమ్మిది మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులు రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు. ఓట్లలెక్కింపు అనంతరం లక్సెట్టిపేట మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ దక్కించుకుంది.

**విజయం సాధించిన కౌన్సిలర్లు వీరే...**
లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులలో మొదటి వార్డు కౌన్సిలర్‌గా బుద్దె సిద్దార్థ్ (బీజేపీ), రెండవ వార్డు కౌన్సిలర్‌గా దొంతు అంజలి నర్సయ్య (కాంగ్రెస్), మూడవ వార్డు కౌన్సిలర్‌గా పెట్టం తిరుపతి (బీఆర్ఎస్), నాలుగవ వార్డు కౌన్సిలర్‌గా మోత్కూరి రాజేశ్వరి వెంకటేష్ గౌడ్ (కాంగ్రెస్), ఐదవ వార్డు కౌన్సిలర్‌గా శనిగారపు చిన్నయ్య (కాంగ్రెస్), ఆరవ వార్డు కౌన్సిలర్‌గా తోట సువర్ణ (కాంగ్రెస్), ఏడవ వార్డు కౌన్సిలర్‌గా బోడ రాజేంద్ర ప్రసాద్ (కాంగ్రెస్), ఎనిమిదవ వార్డు కౌన్సిలర్‌గా రాంనేని జమున (బీఆర్ఎస్), తొమ్మిదవ వార్డు కౌన్సిలర్‌గా ఒడ్డెపల్లి రాజలింగు (కాంగ్రెస్), పదవ వార్డు కౌన్సిలర్ గా పెండెం పద్మ రాజు (కాంగ్రెస్), 11వ వార్డు కౌన్సిలర్ గా సూరం చంద్రమౌళి (కాంగ్రెస్), 12వ వార్డు కౌన్సిలర్‌గా ఆరిఫ్ (కాంగ్రెస్), 13వ వార్డు కౌన్సిలర్‌గా బిరుదుల సత్యనారాయణ (కాంగ్రెస్), 14వ వార్డు కౌన్సిలర్‌గా మైలారపు సుధాకర్ (బీఆర్ఎస్), 15వ వార్డు కౌన్సిలర్‌గా గోప సుజాత రమేష్ (కాంగ్రెస్)లు విజయం సాధించారు. మున్సిపాలిటీలోని 15 వార్డులకు కాంగ్రెస్ నుంచి 15 మంది పోటీ పడగా 11 కౌన్సిలర్లుగా విజయం సాధించగా, బీఆర్ఎస్ నుంచి 14 మందికి ముగ్గురు, బీజేపీ నుంచి 14 మందికి ఒకరు గెలుపొందగా బీఎస్పీ, ఏఐఎంఐఎం, సీపీఎం, జనసేన, ఇండిపెండెంట్లు 11 మందిలో ఒక్కరు విజయం సాధించలేదు.

# కుమ్రంభీం జిల్లాలో ఓటర్ల విలక్షణ తీర్పు



- రెండు మున్సిపాలిటీల్లో హంగ్
- బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉన్నా దక్కని మ్యాజిక్ ఫిగర్
- స్వతంత్ర అభ్యర్థులే కీలకం
- బీఆర్ఎస్‌కు 20, కాంగ్రెస్‌కు 16, బీజేపీకి 5, స్వతంత్రులు 8, ఎంఐఎం 1 స్థానంలో గెలుపు
- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెండు మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగగా రెండు మున్సిపాలిటీల్లోను ఓటర్లు విభిన్న రీతిలో తమ తీర్పును వెలువరుచారు. ఏ పార్టీకి కూడ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో అయా మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డు కౌన్సిలర్ స్థానాలు ఉండగా ఇందులో కాంగ్రెస్ 7 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, నాలుగు స్థానాల్లో ఇండిపెండెంట్లు గెలుపొందారు. ఇక్కడ బీజేపీకి ఒక్క సీటు కూడ దక్కలేదు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థులే కీలకం కానున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతును ఏ పార్టీ కూడగట్టుకుంటే వారే చైర్మన్ పదవిని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. దీంతో స్వతంత్ర అభ్యర్థులను తమ పార్టీకే మద్దతు తెలుపాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జాడి వినోద్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొవడంతో కొద్ది సేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అనంతరం అభ్యర్థిని వారి చెరనుంచి విడిపించారు. తొమ్మిది వార్డు కౌన్సిలర్ స్థానాల్లో గెలుపొందిన బీఆర్ఎస్‌కు ఇద్దరు ఇండిపెండెంట్‌లు మద్దతు అవసరం. ఒకవేళ ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో ఇద్దరు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపితే బీఆర్ఎస్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఏడు స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీకి మరో నాలుగు స్థానాలు అవసరముండగా ఇండిపెండెంట్ నలుగురు వారికి మద్దతు తెలిపితే ఆ పార్టీ చైర్మన్ పీఠాన్ని చేజిక్కించుకొనుంది. దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకంగా మారారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డు కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ 9 వార్డు కౌన్సిలర్ స్థానాల్లో, బీఆర్ఎస్ 11 స్థానాల్లో, బీజేపీ 5 స్థానాల్లో, స్వతంత్రులు 4 స్థానాల్లో, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందారు. ఇక్కడ కూడ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. నాలుగు స్థానాల్లో గెలిచిన స్వతంత్రులు, ఒక స్థానంలో గెలిచిన ఎంఐఎం అభ్యర్థులే కీలకం కానున్నారు.

**ఉత్కంఠ భరితంగా కౌంటింగ్...**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించగా ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ కేంద్రాల వద్దకు అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు, అధికారులు చేరుకున్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎన్నికల పరిశీలకులు అలోక్ కుమార్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, పోలీసుల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. రెండు హాలుల్లో పది టేబుళ్లను ఏర్పాటు చేసి రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు. మొదట పోస్టల్ బ్యాలేట్ ఓట్లను లెక్కించిన తర్వాత వార్డుల వారీగా అభ్యర్థులకు వచ్చిన ఓట్లను లెక్కించారు. ప్రతి రౌండులో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల్లో జయపజయలపై అందరి అంచనాలు తారుమారయ్యాయి. గెలుపొందిన అభ్యర్థులు ఉత్సహంగా కనిపించగా ఓటమి చెందిన అభ్యర్థులు నిరాశతో వెళ్లిపోయారు. ఆసిఫాబాద్‌లో కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ కె హరిత ఆరా తీశారు.

**ఆసిఫాబాద్‌లో బోణి కొట్టని బీజేపీ..**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బోణి కొట్టలేక పోయింది. మున్సిపాలిటీలో 20 వార్డులుండగా 18 వార్డులలో పార్టీ అభ్యర్థులను బరిలో ఉంచినప్పటికిని ఏ ఒక్క అభ్యర్థి కూడా విజయం సాధించలేదు. వార్డు 6, వార్డు 14, వార్డు 20లలో గెలిచిన అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మిగతా వార్డుల్లో మూడు, నాలుగు స్థానాలకు చేరుకుంది. దీంతో బీజేపీ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడ దక్కలేదు. బరిలో నిలిచిన అభ్యర్థులు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు.

**కీలకం కానున్న స్వతంత్రులు...**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్‌కు 9, కాంగ్రెస్‌కు 7 స్థానాలు రాగ నాలుగు స్థానాల్లో స్వతంత్రులు గెలుపొందారు. దీంతో మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకొవాలంటే స్వతంత్ర అభ్యర్థుల మద్దతు తప్పనిసరి. ప్రదాన పార్టీలైన బీఆర్ఎస్ కాంగ్రెస్ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నారు. తమకే మద్దతు తెలుపాలని ఒత్తిడికి తీసుకువస్తున్నారు. తమకే మద్దతు తెలిపితే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కట్టబెడతామని అఫర్లు ఇస్తున్నారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులకు మంచి గిరాకీ నెలకొంది. ఎవరు ఏ పార్టీకి మద్దతు ఇస్తారో ఏ పార్టీ అభ్యర్థి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటారో అని సర్వత్రా చర్చ జరుగుతోంది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.

**కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో...**

కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం స్థానిక డీవీఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తొలి రౌండ్‌లో బీఆర్ఎస్ ఆధిక్యం రాగా, రెండో రౌండ్‌లో కాంగ్రెస్ అధిక్యం సాధించింది. 30 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు రాగా, కాంగ్రెస్ 9, బీజేపీ 5, స్వతంత్రులు 4, ఎంఐఎం1 స్థానం రావటం విశేషం. 30 వార్డులకు చైర్మన్ కావాలంటే మ్యాజిక్ సంఖ్య 16 కౌన్సిలర్ స్థానాలు వస్తే దక్కించుకునే అవకాశాలున్నాయి. అయితే ఏ పార్టీకి కూడా స్పష్టమైన మెజా ర్టీ రాకపోవడంతో ఏయే పార్టీలు ఎవరితో పొత్తులు పెట్టుకుంటారనేది ఇప్పుడు పట్టణంలో తీవ్రమైన చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్‌కు కొంత మంది స్వతంత్ర అభ్యర్థులు మద్దతిచ్చినప్పటికీ కూడా పూర్తి స్థాయిలో బలం లేని పరిస్థితి ఉంది. అయినా కూడా ఇతర పార్టీలకు సంబంధించిన కౌన్సిలర్లను బీఆర్ఎస్‌కు మద్దతు కూడ గట్టుకునేందుకు సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. . కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఎలాంటి ఎత్తుగడ వేస్తారన్నది ఇప్పుడు అంతా ఎదురు చూస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులు కొంత మంది బీఆర్ఎస్‌కు, మరి కొంత మంది కాంగ్రెస్ మద్దతు తెలుపుతారనే చర్చ జరుగుతోంది. అయితే గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థుల ఇంటి వద్దకు ప్రధాన పార్టీలు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వారిని ఇప్పటికే పాటి క్యాంపునకు తరలించారు.

# ఆదివాసీ గడ్డపై విరిసిన కమలం

## ఆదిలాబాద్‌లో బీజేపీ గెలుపునకు కారణాలివే!

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పుకు సంకేతంగా నిలిచాయి. ఆదిలాబాద్‌లోని మొత్తం 49 వార్డుల్లో బీజేపీ 21 సీట్లు గెలిచి విక్టరీ నమోదు చేసింది. కాంగ్రెస్ 11 సీట్లు గెలుచుకోగా.. బీఆర్ఎస్ కేవలం 6 సీట్లకే పరిమితమైంది. మిగతా సీట్లు ఇండిపెండెంట్లకు దక్కాయి. ఇవి కేవలం సాధారణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మాత్రమే కాకుండా, రాష్ట్ర భవిష్యత్ రాజకీయ మార్పును కూడా సూచిస్తున్నాయి. అయితే ఆదివాసుల గడ్డపై బీజేపీ విజయానికి ముఖ్య కారణం.. బలమైన స్థానిక నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన ప్రచారం అనై చెప్పుకోవాలి. ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థులు రోడ్లు, తాగునీటి సమస్యలు, డ్రైనేజ్, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను ప్రజల ముందు ఉంచారు. ముఖ్యంగా పాయల్ శంకర్ లాంటి స్థానిక నాయకులు ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. వారు గ్రామాలు, వార్డులు తిరిగి ప్రజలను నేరుగా కలిశారు. అదనంగా హిందుత్వ అంశాలను కూడా ప్రస్తావించారు. రామ్ మందిర్, యూనిఫాం సివిల్ కోడ్ వంటి విషయాలతో పట్టణ హిందూ ఓటర్లను ఆకర్షించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటు శాతం 13% నుంచి 18%కు పెరగడం కూడా ఈ ఎన్నికల్లో ప్రభావం చూపింది. మరో ముఖ్య కారణం ఓటు చీలిక. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ఓట్లు చీలిపోయాయి. బీఆర్ఎస్ గతంలో ఆదిలాబాద్‌లో బలంగా ఉన్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత పూర్తిగా బలహీన పడింది. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ, హామీల అమలులో ఆలస్యం కావడం వల్ల ప్రజల్లో కొంత అసంతృప్తి కనిపించింది. గత ప్రభుత్వంపై, ప్రస్తుత ప్రభుత్వంపైన ఏర్పడ్డ అధికార వ్యతిరేకత బీజేపీకి లాభం కలిగించింది. బీజేపీ "అభివృద్ధి–హిందుత్వం" అనే రెండు అంశాలను కలిపి ప్రచారం చేసింది. ఇది యువత, పట్టణ, ఆదివాసీ వర్గాలపై ప్రభావం చూపింది. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు కూడా బీజేపీకి మద్దతు తీసుకువచ్చాయి. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం, రైల్వే ప్రాజెక్టులు, రహదారి పనులు, ఆదివాసీ సంక్షేమ పథకాలు వంటి అంశాలను బలంగా ప్రచారం చేశారు. పీఎం జన్‌మన్ వంటి పథకాలను ప్రస్తావిస్తూ కేంద్రం అభివృద్ధి చేస్తోందని చెప్పారు. సరిహద్దు జిల్లాగా ఉండటం వల్ల జాతీయవాద భావనలు కూడా కొంత ప్రభావం చూపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీకి మరో ప్రధాన బలం వారి సంస్థాగత వ్యవస్థ. ఆర్ఎస్ఎస్ మద్దతుతో ఉన్న గ్రాస్‌రూట్ నెట్‌వర్క్, బూత్ స్థాయి కార్యకర్తలు ఎన్నికల్లో చురుకుగా పని చేశారు. సోషల్ మీడియాను కూడా సమర్థవంతంగా వినియోగించుకొని ప్రచారం చేశారు. స్థానికంగా కొంతమంది ఇండిపెండెంట్లపై అసమ్మతి ఉండటం కూడా కమలానికి అనుకూలించింది. ఇక కాంగ్రెస్ 11 సీట్లకే పరిమితం అయిన విషయానికి వస్తే.. పార్టీలో అంతర్గత విభేదాలు, అభ్యర్థుల ఎంపికపై అసంతృప్తి తీవ్రంగా ప్రభావం చూపింది. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఆలస్యమవుతుందని ప్రజలు భావించారు. ఇక గులాబీ పార్టీ మాత్రం అసెంబ్లీ ఓటమి ప్రభావం నుంచి పూర్తిగా కోలుకోలేకపోయింది. గత పాలనపై ఉన్న వ్యతిరేకత ఇంకా కొనసాగినట్టే కనిపించింది. జిల్లా నాయకత్వంలో స్పష్టత లేకపోవడం, కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గడం కూడా ఈ ఎన్నికలను ప్రభావితం చేశాయి. మొత్తానికి ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలపై ఒక స్పష్టమైన సందేశం ఇచ్చాయి. స్థానిక సమస్యలపై దృష్టిపెట్టి, బలమైన ప్రచారం, కేడర్‌ను జాగ్రత్తగా కాపాడుకుంటే ప్రజలు మద్దతు ఇస్తారని సూచిస్తోంది. ఓట్ల చీలిక, అధికార పార్టీపై అసంతృప్తి, బలమైన సంస్థాగత వ్యవస్థ కూడా బీజేపీకి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఖాయం అనే సంకేతాలు అందిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ బలహీనతలను సరిదిద్దుకుంటేనే భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించగలవని లేకుంటే ఆదివాసీల జిల్లాల్లో ఈ రెండు పార్టీలు నామరూపాల్లేకుండా పోవడం తథ్యం అని తెలుస్తోంది.

## క్యాతనపల్లిలో కాంగ్రెస్ ఘోర పరాజయం

**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవానే కొనసాగింది. మంచిర్యాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో ఒకచోట మినహా నాలుగింటిలో కాంగ్రెస్ విజయభేరి మోగించింది. కార్పొరేషన్ సహా మూడు మున్సిపల్ పీఠాలు కైవసం చేసుకున్నామని మురిసిపోతున్న కాంగ్రెస్ పార్టీకి క్యాతన్‌పల్లి ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులా మారాయని తెలుస్తుంది. కార్పొరేషన్‌గా అవతరించాక జరిగిన మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. అదేవిధంగా బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలోనూ తిరుగులేని హవా కొనసాగించింది. పలుచోట్ల ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆశించిన విధంగానే వార్డు అభ్యర్థి అభ్యర్థులను గెలిపించుకున్నప్పటికీ జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ ఎన్నికల్లో చేతికిల పడిపోయింది. ఎక్కడ కూడా ఆ పార్టీకి డబుల్ డిజిట్ ఫలితాలు రాకపోవడం గమనించదగ్గ విషయం. ఆరేడు నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీని విజయం పరంపర దిశగా సాగించడం విశేషం. ఆరోగ్యం పూర్తిగా సహకరించక పోయినప్పటికీ వీల్ చైర్ సహాయంతో పార్టీ వర్గాలతో చర్చించడమే కాకుండా.. వ్యూహాత్మకంగా అందరిని సమన్వయం చేస్తూ ఎన్నికల్లో కీలక వ్యవహరించారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మంచిర్యాల కార్పొరేషన్‌లో జయకేతనం ఎగరేసి అధిష్టానానికి ప్రతిష్టాత్మక విజయాన్ని అందించి తన సత్తా ఏమిటనే సంకేతాలు ఇచ్చాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదేవిధంగా లక్షెట్టిపేట మున్సిపాలిటీని కూడా గెలిపించుకోవడం ప్రేమ్ సాగర్ రావు ఘనతగా పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. మంచిర్యాల కార్పొరేషన్ సహా లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని చేజారి పోకుండా తన వ్యూహాన్ని ఫలించేలా చేశాడని చర్చలు వినిపిస్తున్నాయి.






# నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**నిర్మల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాగా - 25 కౌన్సిలర్ స్థానాలతో స్పష్టమైన ఆధిక్యం**
**ఎవరి మద్దతు లేకుండా అధికారంలోకి - మున్సిపల్ చైర్మన్‌గా అప్పల కావ్య**
**ఖానాపూర్‌లో మూడు పార్టీలకు ఆదరణ - హంగ్ దిశగా బైంసా బల్దియా -ఇండిపెండెంట్ల హవా**



**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. జిల్లా కేంద్రంలోని నిర్మల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 42 స్థానాలకు గాను 24 స్థానాలు గెలుచుకొని మున్సిపల్ పిఠా న్ని కైవసం చేసుకున్నారు. బీజేపీ 13 ఎంఐ 3 బీఆర్ఎస్ రెండు స్థానాలు విజ యం సాధించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం పార్టీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.

**మున్సిపల్ చైర్మన్‌గా అప్పాల కావ్య...**
నిర్మల్ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ 33వ అభ్యర్థి అప్పల కావ్య గణేష్ చక్రవర్తిచక్రవర్తి నీ ప్రకటిస్తున్నట్టు జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. నిర్మల్ మున్సిపాలిటీలో ఇప్పటివరకు అప్పల కుటుంబానికి చెందిన అప్పల నరసయ్య అప్పల అనురాధ అప్పల గణేష్ చక్రవర్తి మున్సిపల్ చైర్మన్‌గా పని చేయగా తాజాగా ఆయన సతీమణి అప్పలకావ్య మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కానున్నారు కాంగ్రెస్ పార్టీ విజయానికి చైర్మన్ అభ్యర్థి అప్పల గణేష్‌తో పాటు మాజీ మంత్రులు వేణుగోపాలచారి, ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డిసిసి అధ్య క్షులు, గ్రంథంలయ చైర్మన్ అర్జున్ మంత్ అలీ సమన్వయంతో పనిచేయడంతో విజయం సాధించారు

**ప్రతిపక్షాల పార్టీలకు దక్కని ఆదరణ...**





నిర్మల్ మున్సిపాలిటీలో ఎలాగైనా అధికార పగ్గాలు చుకోవడం రాజకీయ ప్రాబల్యం పొందాలనుకున్న రాజకీయ పార్టీలకు ఓటర్ల తీర్పు భిన్నంగా వచ్చింది.

బీజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి సొంత మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా టిఆర్ఎస్ రెండు స్థానాలు ఎంఐఎం మూడు స్థానాలకు పరిమితమైంది.

**ప్రశాంతంగా మున్సిపల్ ఓట్ల లెక్కింపు**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.
















# ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వికసించిన కమలం

## చతికిలపడ్డ హస్తం.. కారుకు బ్రేకులు - మ్యాజిక్ ఫిగర్‌ను చేరుకోని ప్రధాన పార్టీలు - కీలకం కానున్న స్వతంత్ర అభ్యర్థులు







**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కమలం వికసించింది. హోరాహోరీగా సాగిన పుర పోరులో అధికార కాంగ్రెస్‌ను వెనకాల నెట్టేసింది. ఈ ఎన్నికల్లో చెయ్యి చితికిన పడగా, కారు దూసుకెల్లకి లేకపోయిం ది. మరోవైపు గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులు లోపాలకవర్గం ఏర్పాటులో కీలకము కానున్నారు. చైర్మన్ పీఠాన్ని అధిరోహించేందుకు ప్రధాన పార్టీలు మ్యాజిక్ ఫీగర్ చేరుకోకపోవడంతో స్వతంత్రులు కీలకం కానున్నారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని టీటీడీసీ కేంద్రంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపల్ పరిధిలోని 49 వార్డుల గాను 49 టేబుల్ లు ఏర్పాటు చేసి, రెండు రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు కౌంటింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్ నుండే ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు ముందంజలో ఉంటూ దూసుకెళ్లారు. మున్సిపల్ పరిధిలోని 49 వార్డుల్లో బీజేపీ 21 వార్డులో విజయ ఢంకా మోగించగా, అధికార కాంగ్రె స్ 11 స్థానాలకే పరిమితమైంది. అటు బీఆర్‌ఎస్ పార్టీ 6 స్థానాల్లో, ఎంఐఎం 6 స్థానా లను కైవసం చేసుకోగా, స్వతంత్రులు 5 స్థానాల్లో గెలుపొందారు. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు 26 స్థానా లు అవసరం ఉండగా, బీజేపీ ఇప్పటికే 21 స్థానాలు గెలుపొందగా, ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరు ఎక్స్ అఫీషియో మెంబర్ లను కలుపుకొని 23 స్థానాలకు చేరుకుంది. కానీ మ్యాజిక్ ఫిగర్ చేరుకోవాలంటే 26 స్థానాలు కావాల్సి ఉంటుంది. దీంతో గెలుపొందిన ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు కీలకం కానున్నారు.

**మున్సిపల్‌పై మరోమారు కాషాయపు జెండా..**

ఆదిలాబాద్ మున్సిపాలిటీపై మరో మారు కాషాయం జెండా ఎగరనుంది. 20 ఏళ్ల క్రితం బీజేపీ పార్టీ చైర్మన్‌గా లాలా రాధేశ్యాం కొనసాగారు. ఆ తర్వాత ఇప్పుడు మళ్ళీ బీజేపీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది.

ప్రశాంతంగా మున్సిపల్ ఓట్ల లెక్కింపు

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత




వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని ఆయన అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్...**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శుక్రవారం స్థానిక టీటీడీసీలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రవీందర్, రమేష్, ఫణిందర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

**వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓట్ల లెక్కింపును పరిశీలించిన కలెక్టర్...**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శుక్రవారం స్థానిక టీటీడీసీలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఇందులో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శుక్రవారం స్థానిక టీటీడీసీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న ఎన్నికల అధికారులు, సిబ్బంది అభ్యర్థులు, ఏజెంట్లు, తదితరులు.

**గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం స్థానిక టిటిడిసిలో మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ రాజర్షిషా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఇందులో స్థానిక సంస్థల







అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, నోడల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.














# మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ ఖాతాలోకి

- చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలు సైతం హస్తగతం...
- క్యాతనపల్లి మున్సిపల్ పీఠం బీఆర్ఎస్‌దే బెల్లంపల్లిలో చేయి, కారు సమానం..
- ఇండిపెండెంట్లే కీలకం - జిల్లాలో రసవత్తరంగా మున్సిపల్ ఫలితాలు





**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉండగా మున్సిపాలిటీలు అన్ని హస్తగతమవుతాయన్న వారి ఆశలు అడియాశలయ్యాయి. జిల్లాలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుందనడానికి శుక్రవారం మున్సిపాలిటీ ఫలితాలే నిదర్శనంగా చెప్పవచ్చు. మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీలను గెలిపించుకోగా కార్మిక మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్‌కు అందించి ఒక చెన్నూర్‌లో చైర్మన్ పీఠాన్ని బతికించుకున్నారు. బెల్లంపల్లి నియోజక వర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బెల్లంపల్లిలో ఎంఎల్ఏ గడ్డం వినోద్ దక్కించుకుం టాడా లేక చేయి వదులుతాడా! అనే సందిగ్ధంలో ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సమానం గా పంచుకోగా బీజేపీ ఒకటి, ఇండిపెండెంట్లు ఐదుగురు విజయం సాధించారు. ఈ ఆరుగురు ఎవరికి సఫోర్టు చేస్తే వారే చైర్మన్ గిరిని దక్కించుకునే అవకాశం ఉండగా ఈ విషయంలో ఎంఎల్ఏ వినోద్ గెలుస్తారో, మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్న య్య పంతం నెగ్గించుకుంటారో వేచి చూడా లి. మంచిర్యాల కార్పొరేషన్ కు మొట్ట మొదటి సారి జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ రికార్డు స్థాయిలో విజయం సాధించింది.

**రసవత్తరంగా మున్సిపల్ ఫలితాలు..**

జిల్లాలో మంచిర్యాల కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీ ఫలితాలు రసవత్తరంగా మారాయి. మంచిర్యాల నియోజక వర్గంలో వార్ వన్ సైడ్ (మంచిర్యాల కార్పొరేషన్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలు కాంగ్రెస్ వశం) కాగా చెన్నూర్ నియోజక వర్గంలోని రెండు మున్సిపాలిటీల్లో ఒకటి (చెన్నూర్ మున్సిపాలిటీ) కాంగ్రెస్, మరోటి (క్యాతనపల్లి మున్సిపాలిటీ) బీఆర్ఎస్ పంచుకుంది. ఇక బెల్లంపల్లి నియోజక వర్గంలోని వార్డులను కాంగ్రెస్, బీఆర్ఎస్ లు సరిసమానం గా పంచుకోగా ఇండిపెండెంట్ల మీద ఫలితం ఆధారపడి ఉంది. మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేంసాగర్ రావు అనారోగ్యంతో నియోజక వర్గ ప్రజలకు ఏడు నెలలుగా దూరంగా ఉన్నా మంచిర్యాల, లక్షెట్టిపేటలలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఓటర్లు కాంగ్రెస్ కు పట్టం కట్టారని బాహాటంగా చర్చించుకోవడం గమనార్హం.

**149 వార్డులకు 87 కాంగ్రెస్‌వే..** జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలోని 149 (60 డివిజన్ లు, 89 కౌన్సిలర్ స్థానాలకు) వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరుగగా శుక్ర వారం వెలువడిన ఫలితాల గాలి కాంగ్రెస్ వైపే వీచినట్లయింది. మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 డివిజన్లకు 44 కాంగ్రెస్ దక్కిం చుకోగా బీఆర్ఎస్ ఎనిమిది, బీజేపీ ఐదు, ఏఐఎఫ్బీ రెండు, జనసేన ఒక స్థానంలో గెలిచింది. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 14, బీజేపీ ఒకటి, ఇండిపెండెంట్లు ఐదు స్థానాలు గెలిచాయి. అలాగే చెన్నూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులకు కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ నాలుగు, బీజేపీ రెండు, స్వతంత్రులు ఒకరు విజయం సాధించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 22 వార్డులలో కాంగ్రెస్ ఏడు, బీఆర్ఎస్ పది, సీపీఐ నాలుగు, ఇండిపెండెంట్ ఒకరు గెలుపొందారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 15 వార్డులలో 11 కాంగ్రెస్ గెలుచుకోగా మూడు బీఆర్ఎస్, ఒక వార్డు బీజేపీ విజయం సాధించింది. జిల్లా వ్యాప్తంగా 149 వార్డులకు 87 కాంగ్రెస్ సొంతం చేసుకోగా బీఆర్ఎస్ 39, బీజేపీ 9, సీపీఐ4, ఏఐఎఫ్బీ రెండు, జనసేన ఒక స్థానం, ఇండిపెండెంట్లు ఏడు స్థానాల్లో విజయం సాధించాయి. మంచిర్యాల కార్పొరేషన్‌ను మినహాయించి నాలుగు మున్సిపాలిటీల ఫలితాలను గమనిస్తే 89 వార్డులకు కాంగ్రెస్ 43, బీఆర్ఎస్ 31, బీజేపీ స్థానాలు సాధించినట్లయింది.

**మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







**పోటీలో ఉన్న అభ్యర్థులకు మాత్రమే ధ్రువపత్రాల జారీ**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం పోటీలో ఉండి గెలుపొందిన అభ్యర్థులకు జారీ చేసే ధ్రువపత్రాలను సదరు అభ్యర్థులకు మాత్రమే జారీ చేయడం జరుగుతుందని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.గంగాధర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలకు ఎన్నికలలో భాగంగా జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం గెలుపొందిన అభ్యర్థులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.












# పీరియాడికల్ ఫిల్మ్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, దర్శకుడు మారి సెల్వరాజ్ కాంబినేషన్‌లో ఒక భారీ సినిమా రాబోతోంది. 'D56' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు మారి సెల్వరాజ్ ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. 'D56' అనేది ఒక పీరియాడికల్ ఫిల్మ్. నేను మొదటిసారి ఫాంటసీని ప్రయత్నిస్తున్నాను. రాజకీయాలతో నిండి ఉంటుంది. నేను తీసిన కర్ణన్, మామన్నన్ వంటి సినిమాల్లో కుల వివక్ష (కులాల మధ్య గొడవలు) గురించి చూపించా. అయితే, ఈ కొత్త సినిమాలో అసలు ఈ కులాల మధ్య విభజన ఎక్కడ మొదలైంది? గొడవలకు మూల కారణం ఏమిటి? అనే విషయాన్ని చూపించబోతున్నా.హీరో ధనుష్ ఆ మూలాల వద్దకు వెళ్లి, ఇకపై ఎలాంటి గొడవలు జరగకుండా ఒకేసారి సమస్యను పరిష్కరిస్తారు" అని చెప్పుకొచ్చారు. అలాగే ఈ చిత్రం విషయంలో తనకు ధనుష్ ఓ మాట కూడా చెప్పారని వెల్లడించారు. "ఈ ప్రాజెక్ట్‌ను మా ఇద్దరి కెరీర్‌లలో అతిపెద్ద బడ్జెట్ చిత్రంగా నిర్మించాలని చెప్పారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. అందుకే, గ్రాఫిక్స్, సెట్టింగ్స్ కోసం చాలా ఎక్కువ ఖర్చు పెడుతున్నాం. సినిమా షూటింగ్ మొదలవ్వడానికి ముందే చేయాల్సిన పనులు చాలా ఉండటంతో, ప్రస్తుతం దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తానికి, కుల వివక్ష లేని సమాజాన్ని ఎలా చూడాలి? అనే ఒక మంచి సందేశాన్ని ఈ భారీ సినిమా ద్వారా ధనుష్ చెప్పబోతున్నారు" అని అన్నారు.



# ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మిగా సాయి పల్లవి

భారత సంగీత చరిత్రలో శ్రేష్టమైన కర్ణాటక సింగర్ ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథను సినిమాగా తీయాలని ప్రయత్నాలు చాలా రోజులుగా జరుగుతున్నాయి. ఇప్పుడు ప్రముఖ తెలుగు ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ ఈ గొప్ప బాధ్యతను చేపట్టింది.ఈ సినిమాను గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందించనున్నారు. గౌతమ్ గతంలో జెర్సీ, మళ్ళీ రావా వంటి హృదయాన్ని తాకే సినిమాలతో పేరుపొందారు. తాజా సమాచారం ప్రకారం, సాయి పల్లవి లెజెండరీ ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మిగా నటించనున్నారు. మ్యూజిక్ కోసం అనిరుధ్ రవిచందర్ ను తీసుకోవచ్చని కూడా రిపోర్ట్స్ ఉన్నాయి. సాయి పల్లవి రియలిస్టిక్ నటన, మేకప్ లేకుండా యాక్ట్ చేయడం, ఇది ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి న్యాచురల్ అందమైన లుక్ కి తగ్గట్లే సరిపోతుందని మూవీ టీమ్ భావిస్తోంది. సాయి పల్లవి అద్భుత డాన్సర్ కాబట్టి క్లాసికల్ ఆర్టిస్ట్ భావాలను, శరీర భాషను సులభంగా ప్రదర్శించగలరు. తమిళం, తెలుగు రెండింటినీ అద్భుతంగా మాట్లాడగలిగినందున, రెండు భాషల్లో సినిమాను నిర్మించటం, మార్కెట్ చేయటం సులభం.సాయి పల్లవి ప్రస్తుతం బాలీవుడ్ లో నితేశ్ తివారి దర్శకత్వంలో రామాయణ సినిమాలో సీతగా నటిస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ లో చేరనున్నారు. ప్రీ-ప్రొడక్షన్, కాస్ట్యూమ్ డిజైన్ పనులు ఇప్పటికే వేగంగా కొనసాగుతున్నాయి. ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి భారత సంగీతంలో ఒక ప్రఖ్యాతి గాంచిన నాయకురాలు. ఆమె భారత రాజ్య రత్నతో సత్కరించిన తొలి సంగీతకారిణి. ఈ సినిమాతో ఆమె జీవిత, సంగీత పరం, ప్రపంచంపై చూపిన ప్రభావం ప్రేక్షకుల ముందు వస్తుంది.స్క్రిప్ట్ రచన గౌతమ్ తిన్ననూరి చేస్తున్నారు. ప్రొడ్యూసర్ బన్నీ వాస్, బాలీవుడ్ సహకారంతో ఈ సినిమాను నిర్మించనున్నారు. అధికారిక ప్రకటన స్క్రిప్ట్ ఫైనల్ అయిన తర్వాత, ప్రీ-ప్రొడక్షన్ పూర్తి అయ్యాక వస్తుందని భావిస్తున్నారు. సాయి పల్లవి తన కెరీర్‌లో విభిన్నమైన దశను ఎదుర్కొంటున్నారు. రామాయణ సినిమాలో సీతగా, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్, ధనుష్ తో సినిమా వంటి ప్రాజెక్టులు ద్వారా ఆమె మైథాలజికల్, బయోగ్రాఫికల్, కమర్షియల్ సినిమాలలో స్థిరమైన స్థానం సంపాదించనున్నారు. ఇలాంటి సినిమాలతో, సాయి పల్లవి తన ప్రతిభను మరింత కొత్త అవతారంలో ప్రేక్షకులకు అందించనున్నారు.





# శివరామ్, అన్విరా దేవి

మెగా కపుల్ రామ్ చరణ్- ఉపాసన దంపతుల ట్విన్ బేబీస్ నామకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. మెగాస్టార్ దంపతులు- ఉపాసన తల్లిదండ్రుల సమక్షంలో తమ పిల్లలకు పేర్లు పెట్టారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. బాబుకు శివ రామ్ అని నామకరణం చేయగా, పాపకు అన్విరా దేవి అని పేరు పెట్టినట్లు తెలిపారు.

### సీక్రెట్ ఇదే

అయితే మెగాస్టార్ తన వారసుడికి తన పేరు అలాగే కొడుకు రామ్ చరణ్ పేరు కలిసి వచ్చేలా నామకరణం చేశారు. చిరంజీవి అసలు పేరు శివ శంకర వరప్రసాద్ నుంచి 'శివ', రామ్ చరణ్ పేరు నుంచి 'రామ్' తీసుకొని 'శివరామ్' అని పెట్టినట్లు తెలిపారు. ఇది మాత్రమే కాదు 'శివరామ్' అంటే అంతర్గత శక్తి, ధర్మానికి ప్రతీక. అలాగే అమ్మాయికి కనకదుర్గమ్మ ఆశీస్సులతో, ధైర్యం, దైవిక రక్షణను సూచించేలా అన్విరా దేవి అని నామకరణ చేసినట్లు తెలిపారు. తమ కొత్త కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి ఆశీస్సులు కావాలని మెగాస్టార్ చిరంజీవి కోరారు. గతనెల జనవరి 31న రామ్ చరణ్- ఉపాసన దంపతులు తమ కవల పిల్లలకు జన్మనిచ్చారు. వారసుడి రాకతో మెగా ఫ్యామిలీతో పాటు అభిమానులంతా కూడా సంబరాలు చేసుకున్నారు. రామ్ చరణ్, చిరంజీవి ప్లకార్డులతో పెద్ద ఎత్తున సెలబ్రేషన్స్ చేశారు. ఇదిలా ఉంటే రామ్- ఉపాసన దంపతులకు మొదటి సంతానంగా క్లింకార పుట్టింది. ప్రస్తుతం క్లింకార వయసు రెండేళ్లు.

# 'డాన్ 3'లో లేను



బాలీవుడ్ యాక్షన్ ఫ్రాంచైజీ 'డాన్ 3' చుట్టూ గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు స్టార్ హీరో హృతిక్ రోషన్ ఎట్టకేలకూ తెరదించారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి రణ్‌వీర్ సింగ్ తప్పుకున్న అనంతరం ఆయన స్థానంలో హృతిక్ నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగిన విషయం తెలిసిందే. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని హృతిక్ స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం చిత్ర బృందం తనను ఎప్పుడూ సంప్రదించలేదని, కేవలం పుకార్ల ఆధారంగానే ఇలాంటి వార్తలు పుట్టుకొస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రకటన వెలువడే వరకు ఇటువంటి నిర్ధారణ లేని వార్తలను ప్రసారం చేయవద్దని ఆయన మీడియాకు విజ్ఞప్తి చేస్తూ, అనవసరపు చర్చలకు ముగింపు పలికారు.అసలు ఈ వివాదం రణ్‌వీర్ సింగ్ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారనే వార్తలతో మొదలైంది. రణ్‌వీర్ తప్పుకోవడం వల్ల తమకు సుమారు రూ. 40 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని నిర్మాతలు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడ్యూసర్స్ గిల్డ్‌ను ఆశ్రయించినట్లు సమాచారం. అయితే, సరైన స్క్రిప్ట్ సిద్ధంగా లేకపోవడం వల్లే రణ్‌వీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

# ప్రేమ జీవనరాగం..

**ఈ రోజు కోసం అందమైన బహుమతులు, గులాబీ పువ్వులతో అందమైన గ్రీటింగ్ కార్డులతో దుకాణాలు ఆకర్షణీయంగా ముస్తాబవుతాయి ఈ రోజే ప్రకృతి మరింత అందంగా మారిపోతుంది. పువ్వులు, బహుమతులు, తమ అంతరంగాన్ని ఆవిష్కరించే పదాలతో ఉన్న గ్రీటింగ్ కార్డులను ప్రేమికులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా చేయడం ఒక సంప్రదాయం కాకున్నా తమ ప్రేమను మరింత అందంగా ప్రకటించుకునే రోజిది. ప్రేమకి ఎవరెలాంటి పరిభాషలు చెప్పినా చివరికి అవసరమైంది ప్రేమ అనే విషయం అందరూ అంగీకరిస్తారు. ప్రేమికుల రోజుగా పిలువబడే వాలంటైన్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం**







ఈ రోజు కోసం అందమైన బహుమతులు, గులాబీ పువ్వులతో అందమైన గ్రీటింగ్ కార్డులతో దుకాణాలు ఆకర్షణీయంగా ముస్తాబవుతాయి ఈ రోజో ప్రకృతి మరింత అందంగా మారిపోతుంది. పువ్వులు, బహుమతులు, తమ అంతరంగాన్ని ఆవిష్కరించే పదాలతో ఉన్న గ్రీటింగ్ కార్డులను ప్రేమికులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా చేయడం ఒక సంప్రదాయం కాకున్నఆ తమ ప్రేమను మరింత అందంగా ప్రకటించుకునే రోజిది. ప్రేమకి ఎవరెలాంటి పరిభాషలు చెప్పినా చివరికి అవసరమైంది. 'ప్రేమ' అనే విషయం అందరూ అంగీకరిస్తారు. ప్రేమికుల రోజుగా పిలువబడే వాలంటైన్స్డే నిజంగా స్త్రీ పురుషుల ప్రేమకు మాత్రమే సంబంధించినదా? కానే కాదు.. ఇది తిరస్కారం, మృత్యువు, క్రూరత్వానికి ముడిపడి ఉన్న పండుగ. క్రీ.శ 3వ శతాబ్దంలో రోమ్ చక్రవర్తి గ్లాడియస్‌కి ఉన్న రాజ్యకాంక్ష కారణంగా తరచూ యుద్ధాలు జరిగేవి. అతని క్రూరత్వానికి జడిసి ప్రజలు సైన్యంలో చేరడానికి సుముఖంగా ఉండేవారు కాదు. దానికి కారణం పురుషులంతా ప్రేమలో పడి తమ ప్రియురాళ్లు, భార్యలను వదిలి ఉండలేక పోతున్నారని భావించిన గ్లాడియస్ తన రాజ్యంలో పెళ్లిళ్లనే రద్దు చేశాడు. ఆ రాజ్యంలో ఒక మత ప్రచారకుడు సెయింట్ వాలెంటైన్ మాత్రం చ క్రవర్తికి తెలియకుండా రహస్యంగా పెళ్లిళ్లు జరిపించేవాడు. అది తెలుసుకున్న చ క్రవర్తి అతడిని బంధించి ఉరిశిక్ష విధించాడు. జైలులో పరిచమైన జైలర్ కూతురిని ప్రేమించాడు. క్రీ.శ 269 సంవత్సరం, ఫిబ్రవరి 14న ఉరితీయబోయే ముందు తన ప్రేమ సంకేతంగా గ్రీటింగ్ కార్‌డు తయారుచేసి తన ప్రేమతో నీ వాలెంటైన్ అని సంతకం చేశాడనీ ప్రతీతి. ప్రేమను బతికించడానికి తన ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన వాలెంటైన్‌కి నివాళిగా ప్రపంచవ్యాప్తంగా ఒక తీపి గుర్తుగా, మధురస్మృతిగా మిగిలిపోతుంది. మరపురాని బహుతులతో ఈ అపురూప క్షణాలను మరింత అందంగా మార్చుకుంటారు. న్యూ ఇయర్, క్రిస్మస్‌ల తర్వాత ప్రపంచమంతటా ప్రముఖంగా జరుపుకుంటారు. ప్రేమ తత్వాన్ని అందరికీ పంచే పవిత్రమైన ప్రేమికుల రోజున చిన్న బహుమతి గాని, గులాబీ కానీ, ఆత్మీయమైన మాటలతో ఉన్న గ్రీటింగ్ కార్డు కాని ఇచ్చి ప్రేమను వ్యక్తపరుచుకోవడం ప్రేమను గెలిపించడమే అవుతుంది. నేటి యువతలో ఈ ప్రేమ వెర్రి తలలు వేస్తోంది. కొద్దిపాటి పరిచయం తోనే ప్రేమించుకుంటున్నఆం అని తమ బంగారు భవిష్య త్తును నాశనం చేసుకుంటున్నారు. పబ్బులు, అశ్లీల నృత్యాలు, తాగుడు పార్టీలు అంటూ ఈ పండుగ ఉద్దేశ్యాన్ని మంటగలుపుతున్నారు. అందుకే కొన్న ఇమతతత్వ పార్టీలు ఈ ఈ ప్రేమికుల రోజు జరుపుకునే సం స్కృతి మనది కాదు అంటూ, ఇలాంటి వేడుకలు జరిగే చోట ఆందోళ నలు చేస్తున్నారఉ. ఈ రోజు ఎవరైనా జంట బయట కనపడిత వాళ్లిద్ద రికీ పెళ్లి చేయడమో, రాఖీ కట్టించడమో చేస్తఆమని బెదిరిస్తున్నారు. వాలెంటైన్ ఆత్మార్పణ సంకేతంగా ఆరంభమై వాలెంటైన్ డే విశ్వవ్యాప్తంగా ప్రేమ పరిమళాలు వెదజల్లే ప్రత్యేక రోజుగా నలిచిపోయింది.







**ప్రేమ.. రెండక్షరాలు.. ప్రేమ ఎంతో బలీయమైంది.. ప్రేమ విలువ ప్రేమించిన వారికే తెలుస్తుంది. ప్రేమ ఎందరితోనే ఎన్నో రకాలుగా ఆడుకుంటుంది. ప్రేమ సృష్టి ఉన్నంతవరకూ ఉంటుంది. ప్రేమకు మరణం లేదు.**

**ప్రేమించే వారికి**
**ఏ భాష అవసరం లేదు..**
**ప్రేమికులకు మౌనమే ఒక భాష**
**ఒక్క మాట కూడా**
**మాట్లాడకుండా ఎన్నో ఊసులు**
**మాట్లాడుకుంటూనే ఉంటారు.**
**-ఆస్కో, ఆధ్యాత్మిక గురువు**

వేల సంవత్సరాలుగా ప్రేమికుల దినోత్సవం అభివృద్ధి చెందింది మరియు అభివృద్ధి చెందింది, సమాజంలో మారుతున్న ఆటుపోట్లకు మరియు నైతిక విలువలకు అనుగుణంగా మారింది. ఈ వేడుక యూరప్‌లోని మధ్యయుగ న్యాయస్థానాల నుండి ప్రేమ, ఆప్యాయత మరియు మర్యాదపూర్వక మర్యాదలను గౌరవించడానికి ఉద్దేశించబడింది. మొత్తంమీద, మీరు ఒంటరిగా ఉన్నా, సంబంధంలో ఉన్నా లేదా మధ్యలో ఎక్కడైనా ఉన్నా, ప్రేమికుల దినోత్సవం అంటే మనం ఎక్కువగా శ్రద్ధ వహించే మన చుట్టూ ఉన్న వారిని అభినందించడం. మీరు మీ భాగస్వామితో మంచి విందు కోసం బయటకు వెళ్లినా లేదా మీ సన్నిహిత స్నేహితుల కోసం భోజనం ఏర్పాటు చేసినా, మీ ప్రియమైనవారు నిజంగా దేనిపై మక్కువ కలిగి ఉన్నారో పరిగణించండి మరియు దానిని జరుపుకునే ఏదైనా చేయండి. అయితే, ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆలోచన మరియు కృషి యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకోవడం. ఇప్పుడు మనం వాలెంటైన్స్ డే జరుపుకోవడానికి గల కారణం మీకు తెలుసు కాబట్టి, మీ జీవితంలోని ప్రేమ కోసం ప్రత్యేకంగా ఏదైనా ప్లాన్ చేసుకుందాం. ఇది ప్రేమ దినం, మరియు ప్రేమను కార్డులు, పువ్వులు, బహుమతులు మరియు కేక్‌లతో అందంగా వ్యక్తీకరించినప్పుడు పెరుగుతుంది. మీ భాగస్వామితో ఒక ప్రత్యేక రోజును ప్లాన్ చేసుకోండి మరియు వారి హృదయపూర్వక ప్రేమ మరియు ప్రశంసల చిహ్నాలతో వారిని ఆశ్చర్యపరచండి. ప్రేమతో నిండిన వాలెంటైన్స్ డేని మేము కోరుకుంటున్నాము.



## ఊపందుకున్న గ్రిటింగ్ కార్డుల విక్రయాలు

శుక్రవారం నిర్వహించే వాలంటైన్స్‌డే కోసం జిల్లాలోని ప్రేమ జంటలు ఉవ్విళ్ళూరు తున్నాయి... తమ ప్రేయసీ ప్రియులకు ప్రేమకానుకలు అందించేందుకు ఆరాట పడుతున్నారు.. దీనికోసం పట్టణాల్లో ప్రత్యేక దుకాణాలు వెలి శాయి.. హైదరాబాద్, ముంబైతదితర ప్రాంతాల నుంచి ప్రేమకానుకలను తీసుకొచ్చారు.. రూ.50మొదలు రూ.5000వరకు విలువచేసే కానుకలు అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు వివిధ పట్టణాల్లో వాలంటైన్స్ డే వ్యాపారం జోరుగా సాగనుంది. దీనికోసం వందలాది దుకాణాల్లో ప్రత్యేక గ్రీటింగ్ కార్డులు, అలంకరణ వస్తువులు, వాచీలు, రింగులు సిద్ధం చేశా రు. వీటి ద్వారా సీజన్లలో జరిగే వ్యాపారానికంటే సుమారు 50 శాతం ఎక్కువగా ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు.

## దేహశుద్ధి చేస్తాం...

## ప్రేమికులకు ఏబీవీపీ హెచ్చరిక

పాశాత్య సంస్కృతికి ప్రతిరూపమైన వాలంటైన్స్ డేను బహిష్కరించాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శనివారం పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో కనిపించే ప్రేమికులకు దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు. భారతీయ సంస్కృతికి పూర్తి విరుద్ధమైన ప్రేమికుల రోజుకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. లేని పక్షంలో సినిమా థియేటర్లు, క్యాంటీన్లలో కనిపించే ప్రేమికులకు కౌన్సెలింగ్ చేస్తామని, వారి గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. అవసరమైతే దేహశుద్ధి చేసి, అక్కడే వివాహాలు జరిపిస్తామని హెచ్చరించారు.

# మహా శివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబు



**వాంకిడి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో శనివారం నుంచి నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలను ముస్తాబు చేశారు. వాంకిడి మండల కేంద్రంలోని చిక్లీనదీ తీరాన కాకతీయుల కాలంలో నిర్మించిన శివకేశవాలయం చరిత్రకు చిహ్నంగా నిలుస్తోంది. ఆలయాన్ని కాకతీయులు తమ విజయానికి సూచికంగా ఇక్కడ నిర్మించారు. ఆలయంలో శివకేశవులతో పాటు, రేణుకామాత విగ్రహాలు ఉన్నాయి. శివకేశవులు ఒకే చోట కొలువుదీరడం విశేషం. ఆలయ నిర్మాణం పరిశీలిస్తే ఆనాటి శిల్పకళ వైభవం ఉట్టిపడుతుంది. ఆలయం నిరాధరణకు గురవడతో శిథిలావస్థకు చేరుకునే సమయంలో గ్రామస్థులు ముందుకు వచ్చి మరమత్తులు చేపట్టి ఆలయాన్ని కాలగర్భంలో కలసిపోకుండా కాపాడుకున్నారు.

**నేటి నుంచి శివరాత్రి ఉత్సవాలు..**

మండల కేంద్రంలోని చికిలి నదీ తీరాన గల శివాలయంలో మహాశివరాత్రి సందర్భం గా శనివారం నుంచి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. శనివారం రోజున గంగాజల భిషేకం, 15న పల్లకిసేవ, రథోత్సవం, 16న శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు మండలం నుంచి కాకుండా చుట్టుపక్కల మండలాలైన కెరమెరి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌తో పాటు సరిహద్దులో గల మహారాష్ట్రలోని వివిధా గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శివకేశవులను దర్శించుకుని పునీతులవుతారు. మహాశివరాత్రి పర్వదినాన సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తారు. భజన కార్యక్రమాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి చిక్లీ నది తీరంలో రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ సమీపంలోని చిక్లీ నదీ తీరాన రెండు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామ సమీపంలోని రెండు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ముసలమ్మ గుట్టపై ఉన్న శివాలయం భక్తులకు కొంగు బంగారంగా మారుతోంది. ఏటా శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. ఇక్కడికి భక్తులు తెలంగాణలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి తదితర మండలాల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ జాతర సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆలయ కమిటీ, గ్రామస్థుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాల కల్పనతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో భజనా, మహాభాగవతం, అలాగే నృత్య కార్యక్రమాలు చేపట్టేందుకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ముసలమ్మ గుట్టపై ఉన్న శివాలయం సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయంగా ఉంది. ప్రతీ ఏటా శివరాత్రికి జరిగే జాతర కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సంప్రదాయంగా మొక్కులు చెల్లించుకుంటారు. జాతర సందర్భంగా పలు గ్రామాల ప్రజలు ఇక్కడే కలుసుకొని సామూహిక భోజనాలు చేస్తుంటారు. కౌటాల మండలంలోని తాటిపల్లి కుర్తాలో ఉన్న సిద్ధి హనుమాన్



ఆలయాన్ని శివరాత్రి జాతరకు ముస్తాబు చేస్తున్నారు. ఈ ఆలయం వార్ధా నది మధ్యలో డెల్టా ప్రాంతంలో ఉంది. తెలంగాణను సరిహద్దుగా వార్ధా నది మధ్యలో తాటిపల్లి గ్రామ శివారులో ఈ లయం ఉంది. ఏటా శివరాత్రి సందర్భంగా నిర్వహించే జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. 13వ శతాబ్దంలో తాటిపల్లి శివారులోని వార్ధా నది మధ్యలోని ఎత్తైన ప్రదేశంలో ఈ ఆలయం వెలిసింది. అప్పటి నుంచి ప్రతి శివరాత్రికి నది ఒడ్డున జాతర నిర్వహిస్తున్నారు.

# ఫారెస్టు విస్తరణ పనులను పరిశీలించిన అధికారులు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

ఆర్‌కేపీ ఫేజ్-2 విస్తరణ పనులను శుక్రవారం రాష్ట్ర అటవిశాఖ అధికారులు పరిశీలించారు. సింగరేణి విస్తరించిన అటవిప్రాంతానికి బదులుగా అను కూలంగా ఉండే అటవి పెంపకాల గురించి స్థలాలని అధికారులు పరిశీలించారు. రాష్ట్ర అటవిశాఖచీఫ్ కన్జర్వేటర్ శరవనన్, డిప్యూటి కన్జర్వేటర్ సంగీత, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శాంతారాం, మంచి ర్యాల జిల్లా అటవిశాఖ అధికారి ఆశిస్‌సింగ్‌లు పరిశీలించారు. భూ విస్తీర్ణం, నీటి లభ్యత, భవిష్యత్ అటవి అభివృద్ధి అవకాశాలను అధికారుల బృందం మందమర్రి జీఎం రాధాక్రిష్ణ, శ్రీరాంపూర్ జీ ఎం శ్రీనివాస్‌లకు వివరించారు. మాజీ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మోహన్‌చంద్ర సింగరేణి ఎస్టేడ్‌జనరల్ మేనేజర్ లక్ష్మిపతిగౌడ్, అటవిశాఖకు అనుకూలతలపై వారి అభిప్రాయాలను వెల్లడించా రు. పర్యావరణ నిబంధనలు పాటిస్తూ ఓసీ డంపింగ్‌యార్డులను పనులను చేపట్టాలన్నారు. అధికారుల వెంట ఎస్‌ఓటు జీఎం ప్ర సాద్, డీజీఎం సర్వే దేశాయ్, ఫారెస్టు అధికారి నవీన్, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, జూనియర్‌సర్వే ఆఫీసర్ నరేశ్‌లు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోనే ఆదిలాబాద్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ ఇచ్చిన పట్టణ ఓటర్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం బీజేపీ అభ్యర్థులతో కలిసి క్యాంపులో ఉన్న ఎమ్మెల్యే మీడియాకు వీడియో ద్వారా సందేశాన్ని ఇచ్చారు. గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు మంజూరు చేయడంతో ఇక్కడి ప్రజలు బీజేపీ నీ గెలిపించి, ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఆయనకు కానుకగా ఇచ్చారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ నగేష్ సహకారంతో ఆదిలాబాద్ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని పేర్కొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి సస్పెండ్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. పెంచికల్‌పేట మండలం చేడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ విద్యార్థినులతో అసభ్య పదజాలంతో సంభాషించి, అనుచితంగా ప్రవర్తించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేసిన ఫిర్యాదు మేరకు డిప్యుటీ డైరెక్టర్ (ట్రైబల్‌వెల్ఫేర్), ఆసిఫాబాద్ డి.ఎచ్.ఇ.డబ్ల్యు. విచారణ జరుపగా, విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదు నిజమని తేలడంతో సదరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, పోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు ప్రజాప్రయోజనం దృష్ట్యా ఉద్యోగి సస్పెన్షన్‌లో కొనసాగుతారని, ఉత్తర్వులు అమలులో ఉన్న కాలంలో సదరు ఉపాధ్యాయుడు ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు.



## ఆంగ్లంలో విద్యార్థులు పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్

**దండేపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఆదిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని మండల విద్యాధికారి రాజు సూచించారు. ఆంగ్ల దినోత్సవం, సరోజని నాయుడు జయంతిని పురస్కరించుకోని శుక్రవారం మండలంలోని మామిడిపల్లి, రెబ్బనపల్లి, వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుడిరేవు ప్రాథమిక పాఠశాలోని అవేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా సరోజని నాయకుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. గుడిరేవు ఉన్నత పాఠశాలో విద్యార్థిని ప్రవస్తి సరోజని నాయడు వేషధారణ వేయగా విద్యార్థులకు క్విజ్ పోటిలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటిలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

